రాజీవ్ స్థానంలో తెలంగాణ తల్లి

- సెక్రటేరియట్ ఎదుట ఏర్పాటు తథ్యం
- మేము అధికారంలోకి రాగానే చేసి తీరుతాం: కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు16 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని, తాము అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహ స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ 'ఒకవైపు అమరవీరుల స్థూపం, మరోవైపు సచివాలయం ఉన్నాయి. ఈ రెండింటి మధ్య రాజీవ్ గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. అసలు అమరవీరుల స్థూపంతోగానీ, సచివాలయంతోగానీ రాజీవ్‌గాంధీకి ఎలాంటి సంబంధం లేదు. అలాంటప్పుడు అక్కడే ఎందుకు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆ ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడమే కరెక్ట్' అని పేర్కొన్నారు. శంషాబాద్ విమానాశ్రయం పేరును తొలగించి తెలంగాణ మహనీయుల పేరు పెడుతామని కేటీఆర్ వెల్లడించారు.

కానిస్టేబుల్ యాదయ్య తెగువ స్ఫూర్తిదాయకం

రాష్ట్రపతి మెడల్ రావడం గర్వకారణం: కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): విధి నిర్వహణలో విశేష ధైర్య సాహసాలు ప్రదర్శించి రాష్ట్రపతి మెడల్ సాధించిన తెలంగాణ బిడ్డ కానిస్టేబుల్ యాదయ్యకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. శుక్రవారం ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ ఏడు కత్తి పోట్లు పడి... రక్తం ధారలా కారుతున్నా చైన్ స్నాచింగ్ నిందితులను పట్టుకునేందుకు యాదయ్య చూపించిన తెగువ అసామాన్యమని పేర్కొన్నారు. 2022లో జరిగిన ఈ ఘటనలో యాదయ్య చూపిన సాహసానికి గుర్తింపుగా గౌరవం దక్కడం సంతోషకరమన్నారు. సమర్థ నాయకత్వంలో తెలంగాణ పోలీసులు శక్తివంచన లేకుండా ఎలా పని చేశారో తెలపడానికి ఈ ఉదంతం గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. యాదయ్య చూపించిన చిత్తశుద్ధి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు.

అక్కాచెల్లెమ్మలను కించపరిచే ఉద్దేశం లేదు

- ఏదో యథాలాపంగా చేసిన వ్యాఖ్యలవి: కేటీఆర్
- కేటీఆర్‌కు రాష్ట్ర మహిళా కమిషన్ నోటీసులు

హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): పార్టీ సమావేశంలో తాను యథాలాపంగా చేసిన వ్యాఖ్యల వల్ల సోదరీమణులకు మనస్తాపం కలిగితే విచారం వ్యక్తం చేస్తున్నానని కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ 'నా అక్కాచెల్లెమ్మలను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదు' అని పేర్కొన్నారు. కాగా, మహిళల ఉచిత బస్సు ప్రయాణాలపై కేటీఆర్ యథాలాపంగా చేసిన వ్యాఖ్యలకు కొందరు రాజకీయ రంగు పులుముతున్న విషయం తెలిసిందే. మరోవైపు కేటీఆర్‌కు తెలంగాణ మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 24న కమిషన్ ఎదుట హాజరు కావాలని ఆదేశించింది

'విండ్ సోలార్' ప్లాంట్ల మార్పు

- 19 వేల మెగావాట్ల ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదన
- తొలుత నిజామాబాద్, మెదక్, కరీంనగర్, రంగారెడ్డి ఎంపిక
- తాజాగా ఆ జిల్లాలు అనువుకాదని తేల్చిన రాష్ట్రం
- వాటి స్థానంలో మరో 9 జిల్లాల ప్రతిపాదన



హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో గతంలో ప్రతిపాదించిన నాలుగు జిల్లాలు విండ్ సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటుకు అనువుకాదని రాష్ట్ర ప్రభుత్వం తేల్చింది. ఆ నాలుగు జిల్లాల్లో ప్లాంట్లు పెట్టలేమని, ఆయా ప్రతిపాదనలను విరమించుకోవాలని కేంద్రాన్ని కోరనున్నది. గత ప్రతిపాదనలను మార్చాలని కేంద్ర విద్యుత్తు శాఖకు త్వరలోనే లేఖను రాయనున్నది. వాటి స్థానంలో కొత్త జిల్లాలను రాష్ట్ర ఇంధశాఖ ప్రతిపాదించింది. తొలుత ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో 19 వేల మెగావాట్ల విండ్ సోలార్ విద్యుదుత్పత్తి ప్లాంట్లను నిర్మించేందుకు కేంద్ర విద్యుత్తుశాఖ గతంలో గుర్తించింది. ఆయా జిల్లాల్లో కొత్త పాంట్లను నిర్మించాలని సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. ఇంధనశాఖ అధికారులు అధ్యయనం చేశారు. ఆయా జిల్లాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు పలురకాల ప్రతిబంధకాలు ఉన్నట్టు అధికారుల అధ్యయనంలో తేలింది. ప్లాంట్ల నిర్మాణం, గ్రిడ్ కనెక్టివిటీ వంటి సమస్యలు తలెత్తుతాయని, ప్లాంట్ల ఏర్పాటుకు ఆ ప్రాంతాలు అనువుకాదని తేలింది.

భూముల ధరల భయం

తొలుతు ఎంపిక చేసిన ఆ నాలుగు జిల్లాల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు భూముల లభ్యత తక్కువగా ఉన్నది. ప్లాంట్ల ఏర్పాటుకు వేలాది ఎకరాల భూమి కావాల్సి ఉండటం, అక్కడ సాగుభూములే అధికంగా ఉండటం, భూముల ధరలు చుక్కలనంటుతున్నాయి. భూసేకరణ సమస్యగా మారనున్నది. దీంతో ఆయా జిల్లాల్లో సోలార్‌ప్లాంట్లు నిర్మించడం కష్టమని అధికారులు తేల్చారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఇంధనశాఖ అధికారులు ఇతర జిల్లాలను ప్రతిపాదించారు. అధికంగా మైదాన ప్రాంతం, బీడు భూములు ఉండటం, ప్రభుత్వ భూముల్లోనూ ప్లాంట్ల ఏర్పాటుకు వీలుంటుందని భావించారు. కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కొత్త పాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదించారు.

ఎల్ఆర్ఎస్‌లో 60 వేల దరఖాస్తులకు ఆమోదం

హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): లే-అవుట్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్) స్కీమ్ కింద ఇప్పటివరకు దాదాపు 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 4,28,832 దరఖాస్తులను ప్రాసెస్ చేసి, 60,213 దరఖాస్తులను ఆమోదించామని మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ వెల్లడించారు. వీటి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.96.60 కోట్ల ఆదాయం వచ్చినట్టు తెలిపారు. మొత్తం దరఖాస్తుదారుల్లో దాదాపు 75% మంది సరైన డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయకపోవడంతో వారికి మరో అవకాశం కల్పిస్తున్నట్టు ప్రకటించారు. ఎల్ఆర్ఎస్ పోర్టల్‌లో షార్ట్‌ఫాల్ డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేసే సదుపాయం దరఖాస్తుదారులకు ఉన్నదని పేర్కొన్నారు. సేల్ డీడ్, ఈసీ, మార్కెట్ వాల్యుయేషన్ సర్టిఫికేట్, లే-అవుట్ కాపీ లాంటి పూర్తిస్థాయి డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఓటీపీని ఉపయోగించుకుని మొబైల్ నంబర్, చిరునామా లేదా ఇతర వివరాలను సవరించుకోవచ్చని వివరించారు. ఇతర వివరాల కోసం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లోని హెల్ప్ డెస్కులను సంప్రదించాలని సూచించారు.

'బిగ్'బాస్ చానలా.. మజాకా!

అధికారులను టార్గెట్ చేస్తూ 'అధికార' చానల్ హల్‌చల్

ఐపీఎస్‌లు, మెట్రో రైలు అధికారులు బాధితులేనని ఆరోపణలు

హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వంలోని ఓ బడా నేతకు చెందిన చానల్.. 'బిగ్'బాస్ మాదిరిగా అటు ప్రభుత్వంలో, ఇటు అధికార పార్టీలో పెత్తనం చెలాయిస్తున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా ఆ చానల్‌కు చెందిన ఓ రిపోర్టర్ ఏకంగా ఐపీఎస్ ఆఫీసర్‌ను 'ఈ కుర్చీలో కూర్చునే అర్హత ఉందా?' అంటూ ప్రశ్నించారు. దీంతో ఈ వ్యవహారం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అధికార పార్టీకి చెందినదిగా చెప్పుకొనే ఆ చానల్‌లో అధికారులను కించపరచడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ ప్రభుత్వంలోని ఆ బిగ్‌బాస్ తలుచుకుంటే అధికారులను బదిలీ చేయొచ్చని.. కానీ అలా కాకుండా అధికారులపై ఇలా బురద చల్లి అవమానించడం ఏమిటని చర్చిస్తున్నారు. 'ఆ చానల్ ఎవరిదో అందరికీ తెలుసు. సిన్సియర్ ఆఫీసర్‌గా పేరుతెచ్చుకున్న ఆ అధికారిని ఎందుకు టార్గెట్ చేసినట్టు?' అని ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఆ సంస్థ యజమాని ఇటీవల 'పెద్ద తలకాయలతో' కలిసి విదేశాలకు వెళ్లడం, పర్యటనలో అన్నీ తానై వ్యవహరించడంతో అధికార వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో ఓ ఐపీఎస్ అధికారిని, మెట్రో రైలుకు చెందిన ఓ ఉన్నతాధికారిని కూడా ఇలాగే అవమానించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు సంస్థ ప్రతినిధులు 'మాది ప్రభుత్వ చానల్' అంటూ అధికారులందరిని ఇలాగే బెదిరిస్తున్నారని, మొదట సమాచారం తమకే ఇవ్వాలని కచ్చితంగా చెప్తున్నారట. దీంతో ఆ చానల్ వ్యవహారంపై ప్రభుత్వ వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తున్నది. బిగ్ బాస్‌కు తెలిసే ఇదంతా జరుగుతున్నదా? లేదా? ఆయన పేరు చెప్పుకొని వీళ్లు రెచ్చిపోతున్నారా? అని అధికార పార్టీలోనూ గుసగుసలాడుకుంటున్నట్టు సమాచారం.

రేవంత్.. 'హైడ్రా'మా ఆపు!

- కట్టినవి కాదు.. అక్రమ నిర్మాణాలను అరికట్టు
- నీ చిట్టా అంతా మా చేతుల్లో..
- 72లక్షల రైతుల్లో 22లక్షల మందికే రుణమాఫీ
- ఎంపీ ఈటల రాజేందర్ ధ్వజం

హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): హైడ్రా పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న హైడ్రామా ఆపాలని, కట్టినవాటిని కాకుండా చిత్తశుద్ధి ఉంటే అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాలని ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. 'అక్రమ కట్టడాలపై కఠినంగా ఉన్నా అని చెప్పుకొంటున్న నువ్వు.. ఏం చేస్తున్నావో మా దగ్గర చిట్టా ఉన్నది. పిల్లి కండ్లు మూసుకొని పాలు తాగినట్టు చేస్తున్నవు. డ్రామాలు ఆపితే మంచిది' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా జరిగిందన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలన్నీ బోగస్ అని మండిపడ్డారు. బ్యాంకర్ల లెక్కల ప్రకారం 72 లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉన్నదని, ఎన్నికల ముందు 64 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. విధివిధానాల పేరుతో 49 లక్షల మందికి కుదించారని, తీరా 22 లక్షల మంది రైతులకు కేవలం రూ.17 వేల కోట్ల రుణమాఫీ చేసి అందరికీ చేశామని గొప్పలు చెప్పుకొంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక్క ఘట్‌కేసర్ సొసైటీలోనే 1200 మంది రైతులకు రూ.9 కోట్ల రుణాల్లో రూపాయి కూడా మాఫీ కాలేదని చెప్పారు. దమ్ముంటే పూర్తిగా రుణమాఫీ కాలేదని ఒప్పుకోవాలని సవాల్ చేశారు. ప్రభుత్వ లోపాలను కప్పిపుచ్చుకునేందుకే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ రేవంత్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు.

నేటి నుంచి జస్టిస్ పీసీ ఘోష్ విచారణ

హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ విచారణ నేటి(శనివారం) నుంచి పునఃప్రారంభం కానుంది. జస్టిస్ ఘోష్ శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లపై ఇప్పటికే విచారణ ప్రారంభించారు. ప్రాజెక్టు ఇంజినీర్లు, నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులు, ప్రైవేట్ వ్యక్తుల నుంచి వివరాలు సేకరించారు. కమిషన్ ఎదుట దాఖలైన అఫిడవిట్లను సైతం పరిశీలించారు. సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసే అవకాశమున్నది.

అధికార లాంఛనాలతో అగర్వాల్ అంత్యక్రియలు

హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): అగ్ని మిస్సైల్స్ రూపకర్త, రామ్‌నారాయణ్ అగర్వాల్ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి శుక్రవారం ఆదేశాలు జారీచేశారు. శనివారం హైదరాబాద్‌లో అంత్యక్రియలు జరుగనున్నాయి. ఆయన అనారోగ్య సమస్యలతో గురువారం తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే.

'విద్యుత్తు విచారణ'పై ఆచితూచి అడుగులు

డాక్యుమెంట్లను పరిశీలించిన చైర్మన్

హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): ఛత్తీస్‌గడ్ విద్యుత్తు ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్రప్రభుత్వం నియమించిన విచారణ సంఘం ఆచితూచి అడుగులేస్తుంది. ఇప్పటికే విచారణను ప్రారంభించిన విచారణ సంఘం చైర్మన్ జస్టిస్ మదన్ బీ లోకూర్ డాక్యుమెంట్ల పరిశీలనను చేపట్టారు. జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి అధ్యక్షతన విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయగా, బాధ్యతల నుంచి ఎల్ నర్సింహారెడ్డి తప్పుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో ఉమ్మడి ఏపీ హైకోర్టు సీజేగా, సుప్రీంకోర్టు జడ్జిగా పనిచేసిన జస్టిస్ మదన్ బీ లోకూర్ నేతృత్వంలో విచారణ సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రెండురోజులపాటు హైదరాబాద్‌కు వచ్చిన జస్టిస్ మదన్ బీ లోకూర్ విచారణ తీరుతెన్నులపై ఆరా తీసినట్టు తెలిసింది. ఇంతకుముందు విచారణ జరిపిన ఎల్ నర్సింహారెడ్డి ఇన్వెస్టిగేషన్‌ను పరిశీలిస్తున్నట్టు తెలిసింది. డాక్యుమెంట్ల పరిశీలన అనంతరం తదుపరి విచారణపై ముందుకు వెళ్లనున్నట్టు తెలిసింది.

ఎన్‌సీడబ్ల్యూ పదవికి ఖుష్బూ రాజీనామా

చెన్నై: జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) సభ్యురాలు ఖుష్బూ సుందర్ తన పదవికి రాజీనామా చేశారు. ఆమె రాజీనామాను జూన్ 28 నుంచి వర్తించే విధంగా ఆమోదించినట్లు కేంద్ర మహిళ, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించింది. తాను బీజేపీ కోసం పూర్తి కాలం పని చేయడం కోసం ఎన్‌సీడబ్ల్యూ మెంబర్ పదవికి రాజీనామా చేశానని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతోపాటు బీజేపీ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఎన్‌సీడబ్ల్యూ పదవికి కొన్ని పరిమితులు ఉంటాయని, ఇప్పుడు బీజేపీ మిషన్ కోసం పూర్తిగా అంకితమవడానికి అవకాశం లభించిందని చెప్పారు.

ప్రజావాణికి 319 దరఖాస్తులు

హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణిలో 319 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ 50, మైనారిటీ వెల్ఫేర్ 61, పంచాయత్‌రాజ్ గ్రామీణాభివృద్ధి 27, విద్యుత్‌శాఖ 81, ఆరోగ్యశ్రీ 21 ఇతర శాఖలకు సంబంధించి 79 దరఖాస్తులు అందినట్టు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేకాధికారి దివ్య దరఖాస్తులు స్వీకరించారు.

24న వరంగల్‌లో కాంగ్రెస్ కృతజ్ఞత సభ?

- సోనియాగాంధీ, ఖర్గేకు సీఎం రేవంత్ ఆహ్వానం
- 20న హైదరాబాద్‌లో రాజీవ్‌గాంధీ విగ్రహావిష్కరణ

హైదరాబాద్, ఆగస్టు16 (నమస్తే తెలంగాణ): వరంగల్ వేదికగా ఈ నెల 24న రైతు కృతజ్ఞత సభను నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు చేస్తున్నది. ఆ సభకు రావాల్సిందిగా కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీతో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను శుక్రవారం ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించినట్టు తెలుస్తున్నది. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి మల్లికార్జున ఖర్గేతో ప్రత్యేకంగా భేటీ అయి ఇదే అంశంపై చర్చించినట్టు తెలుస్తున్నది. మరోవైపు, సచివాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని రాజీవ్‌గాంధీ జయంతి రోజు 20వ తేదీన ఆవిష్కరించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి కూడా పార్టీ పెద్దలను ఆహ్వానించినట్టు తెలిసింది.

పీసీసీ అధ్యక్షుడిపై తేలని నిర్ణయం

సీఎం రేవంత్‌రెడ్డి తాజా పర్యటనతో ఇప్పటికీ 19సార్లు ఢిల్లీకి వెళ్లారు. కాంగ్రెస్ పెద్దలను సైతం కలిశారు. మల్లికార్జున ఖర్గేతో దాదాపు గంటా 20 నిమిషాలపాటు చర్చించారు. క్యాబినెట్ విస్తరణ, పలు కార్పొరేషన్లు, నామినెటెడ్ పోస్టులు, టీపీసీసీ అధ్యక్షుడి నియామకంపై చర్చించినట్టు తెలిసింది. అయితే, వాటిపై అధిష్ఠానానికి, రేవంత్‌రెడ్డి ప్రతిపాదనలకు మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని సమాచారం. దీంతో ఆయా అంశాలపై ఎటువంటి పురోగతి లేకుండానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు తిరిగొచ్చారు. ఇటీవల తెలంగాణ నుంచి రాజ్యసభకు పార్టీ అభ్యర్థిగా ఎంపికైన అభిషేక్ మను సింఘ్వి ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

18న సీఎల్పీ భేటీ

కాంగ్రెస్ శాసనసభ పక్షం (సీఎల్పీ) ఆదివారం ప్రత్యేకంగా భేటీ కానున్నది. ఇందులో రాజ్యసభ ఎన్నికలు, పార్టీ కార్యక్రమాలు, స్థానిక ఎన్నికలపై చర్చించనున్నారు. రుణమాఫీపై వాడవాడలా ప్రచారం చేయాలని కాంగ్రెస్ పెద్దలు ఇప్పటికే నిర్ణయించారు. ఆయా అంశాలపై సీఎల్పీ భేటీలో పార్టీ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయనున్నారని తెలిసింది.

సీతక్క సిఫారసు.. ఇసుక అధికారిగా పోస్టు

- ములుగు జిల్లా క్వారీ పర్యవేక్షణ అధికారి మార్పు
- గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ నుంచి డిప్యుటేషన్
- జిల్లాలోని అన్ని క్వారీలపై పర్యవేక్షణ ఈయనదే

TELANGANA MINERAL DEVELOPMENT CORPORATION LIMITED
6-3-915, REAR BLOCK, 3RD FLOOR, HMWSSB PREMISES, KHAIRATABAD,HYDERABAD-04

O.O. No.TGMDC/HRD/AR/GWD/2024/ 175 Dt: 12.08.2024

OFFICE ORDER

Sub: TGMDC - HRD –Sri Aluwala Srikanth, Assistant Hydrogeologist – Placed at the disposal of TGMDC Ltd., to work on deputation under Foreign Service Terms and Conditions – Designation and Assignment of duties – ORDERS – ISSUED.

Ref: 1) Application of Sri Aluwala Srikanth, Assistant Hydrogeologist, Dt.04.06.2024.
2) Lr. No.331/Min(PR&RD, RWS, W&CW) MLO/2024, dt. 06-08-2024 received from Dr. Dansari Anasuya Seethakka, Minister for PR & RD, RWS, Women and Child Welfare, Government of Telangana.
3) G.O. No.TGMDC/HRD/PR/2024/417, Dt. 06.08.2024.
4)Lr.No.8406/E.3/2020, Dt.07.08.2024, received from the Director(FAC), Ground Water Dept.
5) Permitted letter to work on deputation in TGMDC, vide Proce. No. 8406/E.3/202, Dt.07.08.2024.
6) Proc.No.01/E/2019, Dt.09.08.2024 received from the District Ground Water Officer, Mulugu.
7) Joining report dated 12.08.2024.

In the reference 1st cited, Sri Aluwala Srikanth, Assistant Hydrogeologist requested to place the services at the disposal of Vice Chairman and Managing Director, Telangana Mineral Development Corporation Limited, to work on deputation for a period of 1 (One) year on foreign service terms and conditions of deputation.

Accordingly, the proceedings vide reference 4th to 6th cited, the Director, Ground Water Department have issued orders for placing the services of Sri Aluwala Srikanth, Assistant Hydrogeologist to TGMDC Ltd., for a period of one year and the District Ground water Officer, Mulugu is relieved on 06.08.2024 AN.

In the references 7th cited, Sri Aluwala Srikanth, Assistant Hydrogeologist after getting relived, reported for duty on 12.08.2024 FN in TGMDC Ltd., Hyderabad.

In view of the above, he is admitted for duty in the cadre of Assistant Manager (F&A) and posted as Project Officer, Mulugu District without any change in his pay or pay scale which he would be drawing in his parent department but for his deputation to this Corporation. His deputation will be for a period of one year from the date of his joining and he will be governed by the foreign terms and conditions of deputation issued in G.O.(P) No.10, Finance and Planning (FW.FR) Department Dated:22.01.1993 and subsequent orders/amendments issued from time to time.

VICE CHAIRMAN & MANAGING DIRECTOR(FAC)

To
Sri Aluwala Srikanth, Asst. Hydrogeologist (On deputation)
Copy to :
1. Collector & District Magistrate, Mulugu.
2. The Director Ground Water Department, Hyderabad.
3. The District Ground Water Department, Mulugu
4. All Functional Heads, Head Office
5. All Project Officers of Corporation
6. VC&MD's Pedni, Head Office
7. O/c

DESPATCHED

సీతక్క సిఫారసుతో ములుగు జిల్లా టీజీఎండీసీ పీవోగా శ్రీకాంత్‌కు పోస్టింగ్ ఆర్డర్

వరంగల్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఇసుక ఎక్కువగా లభించే ములుగు జిల్లాలో అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికే ఇసుక తవ్వకాల పర్యవేక్షణ అధికారిగా పోస్టింగ్ దక్కుతున్నది. పంచాయతీరాజ్ మంత్రి సీతక్క సిఫారసు చేసిన వారికే ఆమె సొంత జిల్లా ములుగు టీజీఎండీసీ ప్రాజెక్టు అధికారిగా పోస్టింగ్ దక్కింది. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు, లారీల్లో లోడింగ్ పర్యవేక్షణ అంతా తెలంగాణ మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎండీసీ) ఆధ్వర్యంలోనే జరుగుతుంది. నదులు, నదుల వెంట ఉన్న ప్రైవేటు భూముల్లో ఇసుక తవ్వకాలు, లోడింగ్, రవాణా పర్యవేక్షణ కోసం ఇసుక వనరులు ఉన్న జిల్లాకు ప్రత్యేకంగా ప్రాజెక్టు అధికారులను నియమిస్తున్నది. ములుగు జిల్లాలో మాత్రం మంత్రి సీతక్క చెప్పిన వారికే ఈ పోస్టు దక్కింది. టీజీఎండీసీ ములుగు జిల్లా ప్రాజెక్టు అధికారిగా.. గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్‌లో హైడ్రోజియోలజిస్టుగా పనిచేస్తున్న అలువాల శ్రీకాంత్ ఇటీవలే పీవోగా విధుల్లో చేరారు. పీవో పోస్టు కావాలని ఆయన జూన్ 4న దరఖాస్తు పెట్టుకున్నారు. రెండు నెలల వరకు దరఖాస్తు కదలలేదు. శ్రీకాంత్‌కు పోస్టింగ్ ఇవ్వాలని సీతక్క ఈనెల 8న టీజీఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్‌కు స్వయంగా సిఫారసు లేఖ పంపారు. ఈ లేఖ అందగానే అధికార యంత్రాంగం వేగంగా స్పందించింది. ఎండీ సీలో పనిచేసేందుకు శ్రీకాంత్‌కు అనుమతి ఇవ్వడంతోపాటు సొంత శాఖ నుంచి రిలీవ్ చేస్తూ గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్ డైరెక్టర్ ఈనెల 7న టీజీఎండీసీకి లేఖ ఇచ్చారు. 9న ఆయన విధుల్లో చేరారు. ములుగు జిల్లాలోని 102 ఎకరాల్లో 11 ఇసుక క్వారీలను మైనింగ్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పీసా గ్రామ సభలను నిర్వహించి ఆదివాసీ సంఘాలు, నిబంధనల మేరకు ఇతరులకు ఈ క్వారీలను కేటాయించారు. మంగపేట మండలం మల్లూరు, చుంచుపల్లిలో.. వాజేడు మండలం అయ్యవారిపేట, ధర్మవరం, రాంపూర్‌లో.. వెంకటాపురం(నూగూరు) మండలం మొర్రివానిగూడెం, శ్రీరంగపురం, కే కొండాపురం, ఒంటి చింతగూడెంలో క్వారీలు ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాలో ఎనిమిది ఇసుక క్వారీలు నడుస్తున్నాయి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటుకు చెందిన ప్రతి ఇసుక క్వారీ, స్టాకు యార్డు, ఇసుక లోడింగ్ వంటి ప్రక్రియ టీజీఎండీసీ పీవో పర్యవేక్షణలోనే జరుగుతాయి. గోదావరి నది నుంచి రోజూ వందల లారీల్లో ములుగు జిల్లా నుంచి వరంగల్, హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు ఇసుక రవాణా అవుతున్నది. నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ నేతల మద్దతు, అధికారుల సహకారంతో కోట్ల రూపాయల ఇసుక వ్యాపారం జరుగుతున్నది.

నాణ్యత లేకుంటే కాంట్రాక్టులు రద్దు

అంగన్‌వాడీ వస్తువుల సప్లయర్స్‌కు సీతక్క వార్నింగ్

హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ) : అంగన్‌వాడీ కేంద్రాలకు నాణ్యమైన వస్తువులు సరఫరా చేయకుంటే కాంట్రాక్టులు రద్దు చేస్తామని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క హెచ్చరించారు. శుక్రవారం నమస్తేతెలంగాణలో 'అంగన్‌వాడీలకు కుళ్లిన గుడ్లు' శీర్షికన ప్రచురితమైన కథనానికి ప్రభుత్వం స్పందించింది. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న ఆహారపదార్థాలు, కోడి గుడ్ల నాణ్యత పెంపు కోసం కాంట్రాక్టర్లతో స్త్రీ, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కమిషనర్ కాంతి వెస్లీతో కలిసి మంత్రి శుక్రవారం సచివాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీలకు పేదపిల్లలు వస్తారని, వారికి పోషకాహారం అందించాల